News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

| సంపుటి : 03 | సంచిక :27 | ఖమ్మం | సోమవారం, మార్చి 17, 2025 | CK NEWS | పేజీలు : 08 |
|---|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# కేసీఆర్ చిట్టా విప్పుతా

## ఆయన కుటుంబం రూ.లక్ష కోట్లు దోచుకుంది

- ప్రజలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియాలి.. అసెంబ్లీలో వివరిస్తా
- ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం
- స్టేషన్ ఘన్‌పూర్ 'ప్రజాపాలన-ప్రగతిబాట' సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.630 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

### స్టేషన్ ఘన్‌పూర్‌లో సీఎం బహిరంగ సభకు హాజరైన జనం

ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసింది. తెలంగాణ ఏర్పడినప్పుడు అప్పులకు నెలకు రూ.500 కోట్లు చెల్లిస్తే.. ఇప్పుడు రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నాం. ఒక్క ఏడాదిలోనే అసలు, వడ్డీ కింద కట్టిన మొత్తం రూ.1.53 లక్షల కోట్లు. ఆ సొమ్ము నా చేతిలో ఉంటే రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను కట్టించేవాడిని. 75 లక్షల మంది రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేసేవాడిని. -సీఎం రేవంత్‌రెడ్డి



### ఎక్కడైనా చర్చకు సిద్ధం

ఏడాది కాలంలో ఏం చేశామో చెప్పడానికి మేం సిద్ధం. హరీశ్‌రావు, కేటీఆర్‌లు కాదు.. అసలాయన(కేసీఆర్) వస్తే భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, రాజోలిబండ, మంజీర.. ఎక్కడైనా చర్చకు సిద్ధం. అపార అనుభవం ఉన్న వ్యక్తి(కేసీఆర్) దాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించాలి కదా! బయటకు రాకుంటే ప్రతిపక్ష నేత హోదా ఎందుకు? రూ.లక్ష కోట్లు సంపాదించిన ఆయన తన ఆస్తులు ఎలా పెరిగాయో నిరుద్యోగులకు చెప్పాలి. అవసరమైతే వెయ్యి మంది చొప్పున వారిని ఫాంహౌస్‌కే పంపిస్తాను.


### దోచుకున్న సొమ్ముతో ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటున్నారు

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పదేళ్ల పాలనలో దోచుకున్న రూ.లక్ష కోట్లతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తున్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరుతున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. నిజాలు బయటపడతాయనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. గోదావరి పరీవాహకంలో పంటలు ఎండిపోవడానికి కారణం గత పాలకులే. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వడంలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16 గంటలు శ్రమిస్తూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రజల అండదండలు ఉన్నంతకాలం ప్రభుత్వానికి ఢోకా లేదు.

# రెండోసారి అధికారం మీ కలే

- మీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- భాషను కలుషితం చేసిందే మీరు
- సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు మండిపాటు



"రెండోసారి అధికారంలోకి వస్తాం.. మళ్లీ నేనే సీఎం అని చెబుతున్నా రు. అది మీ కలే..! మీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. మీ పాలనకు పతనం ప్రారంభమైంది" అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. "మీరు భాష గురించి మాట్లాడారు. అసెంబ్లీలో బూతులపై నీతులు చెప్పే ప్రయత్నం చేశారు. మీకు మాత్రమే భార్యాబిడ్డలుంటారా? ఎదుటివారికి ఉండరా? మీవరకూ వస్తే గానీ కుటుంబం గుర్తుకురాదా? గతంలో కేసీఆర్‌ను ఉద్దేశించి కాల్చిపడేయాలని మాట్లాడారు మీరు..

వివరాలు 2లో..

# నేడు శాసనసభలో రెండు చరిత్రాత్మక బిల్లులు

- ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు..
- సామాజిక న్యాయాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రెండు చరిత్రాత్మక బిల్లులను ప్రభుత్వం సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతోపాటు సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనుంది. వీటికి ఇప్పటికే మంత్రివర్గం ఆమోదం తెలపడంతో



వివరాలు 2లో..

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ సమావేశం

- సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ
- పలు కీలక నిర్ణయాలకు ఆమోదం
- అమరావతి పనులకు పచ్చ జెండా ఊపనున్న కేబినెట్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. అమరావతి నిర్మాణం

వివరాలు 2లో..



## మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

- శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ
- 2002 గుజరాత్ అల్లర్లపై వివరణ
- తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారత దేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- రాష్ట్రంలో తాగడానికి నీళ్లు లేవన్న కేఏ పాల్
- నువ్వు భారత్ సమ్మిట్ పెడితే ఎవరొస్తారంటూ వ్యాఖ్యలు
- ప్రజల మీద ధ్యాస ఉంచాలంటూ హితవు

వివరాలు 2లో..



# కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి

- బీజేఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆరోపణ
- మేనిఫెస్టోలో లేని అంశాలను తెరపైకి తెస్తున్నారంటూ ఆగ్రహం



బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..



:తెలంగాణలోనే రెండో అతిపెద్ద మల్లన్న బోనాల జాతర జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దపూర్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కాముడి పౌర్ణమి మొదటి ఆదివారం నిర్వహించే బోనాల జాతరలో వేలాది మంది భక్తులు బోనాలతో పెద్దపూర్ వచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే మల్లికార్జున

వివరాలు 2లో..

# హిందీని ఏ రాష్ట్రంపై బలవంతంగా అమలు చేయబోం



ఏ రాష్ట్రంపై కేంద్రం బలవంతంగా హిందీని రుద్దబోదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. త్రిభాషా విధానంపై డీఎంకే రాజకీయం చేస్తుందన్నారు. రూపీ సింబల్ ను మార్చడం డీఎంకే దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు కిషన్ రెడ్డి. ఎన్నికల్లో లబ్ధి కోసమే డీఎంకే, కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

డీఎంకే సర్కార్ పై తమిళనాడు ప్రజల్లో అసహనం పెరుగుతోందన్నారు.ఆల్ పార్టీ మీటింగ్ కూడా స్టాలిన్ ఎన్నికల ఎత్తుగడ అని విమర్శించారు కిషన్ రెడ్డి. ప్రాంతీయ భాషలు ప్రోత్సహించాలని మొదట నిర్ణయం తీసుకుంది మోదీ ప్రభుత్వమేనని చెప్పారు. రాజగోపాలచారి ఆలోచనతోనే త్రిభాషా సిద్ధాంతం అమల్లోకి వచ్చిందన్నారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్, డీఎంకే దివాళ కోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు కిషన్ రెడ్డి. వచ్చే ఎన్నికల కోసమే స్టాలిన్ ఆరాటపడుతున్నారు..అందుకే ప్రతీది రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు కిషన్ రెడ్డి.

వివరాలు 2లో..

# డ్రగ్స్ కేసులో దొరికితే..
# కరెంటు, నీళ్లు కట్

:తెలంగాణలో డ్రగ్స్, గంజాయి నివారణకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారికి కరెంటు, నీళ్లు కట్ చేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ విషయంలో ఎంత పెద్ద వారున్నా వదిలిపెట్టేది లేదని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. ఫాంహౌస్ లలో డ్రగ్స్ పార్టీలపై దాడులు చేస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్.. ఈ విషయంలో ఎంతటివా రున్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు. కాలేజీల్లో గంజాయి, డ్రగ్స్ నివారణకు చర్యలు తీసుకుం టున్నా మని తెలిపారు. హైదరాబాద్ ట్రాఫిక్ కంట్రోల్ కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు సీఎం రేవంత్. పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను పెంచుతున్నట్లు ప్రకటించారు. అదే విధంగా ఎలక్ట్రిక్ ఆటోలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. లాల్ దర్వాజా అభివృద్ధికీ రూ.20 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

**సోషల్ మీడియాలో ఏంటా భాష..? గుడ్డలు ఊడదీసి కొడతాం ఒక్కొక్కరిని**

సోషల్ మీడియాలో పోస్టులపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. 'సోషల్ మీడియాలో భాష చూడండి.. కుటుంబ సభ్యులు, ఆడబిడ్డల మీద ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు' అని సీఎం అన్నారు. ప్రజా జీవితంలో ఉన్నాం కదా అని ఓపిక పడుతున్నామని, లేదంటే ఒక్కడు బయట తిరగలేడని అన్నారు. అమ్మపై, చెల్లిపై ఇలాంటి పోస్టులు పెడితే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. హద్దు దాటితే ఇకపై ఊరుకోబోమని అన్నారు.
జర్నలిస్టు అంటే వివరణ ఇవ్వాలని, ముసుగేసుకుని వస్తే గుడ్డలు ఊడదీసి కొడతామని, తోడ్కలు తిస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం మట్లాడుతూ.. 'నన్ను తిట్టిన తిట్లకి.. మీ పేరు పెట్టుకుని చూడండి. నేను ఓపికతో ఉన్న. కాదు అంటే.. ఒక్కొక్కడు బయట తిరగడు. కేసీఆర్ మీ పిల్లలకు చెప్పు. హద్దు దాటితే . ఊరుకోను ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. కోర్టుకు పోతే బెయిల్ వస్తది అనుకుంటున్నారు. అవసరమైతే చట్టాన్ని సవరిస్తం. ఆడ పిల్లలు వీడియోలు తీసి పోస్ట్ చేస్తే ఏం బాగుంటుంది. కేసీఆర్.. మీ పిల్లలకు బుద్ధి చెప్పండి. ఇకపై ఇలా పోస్టులు చేస్తే ఉప్పు పాతర వేస్తం. మీడియా సంఘాలూ మీరైనా చెప్పండి. కుర్చీలో ఉన్న అని.. ఊరుకుంటారు అనుకుంటున్నారు. చట్ట పరిధిలోనే అన్ని చర్యలు ఉంటాయి. సోషల్ మీడియాపై చర్చ పెట్టండి. విశ్రుంఖలత్వం ఆపండి. పరిష్కారం చూపకపోతే సమాజం దెబ్బతింటది. దీనిపై చట్టం చేద్దాం. నా ఒక్కరి ఆవేదన కాదు.. ఇది అందరి ఆవేదన. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగ నియంత్రణ ఉండాలి." అని సీఎం రేవంత్ అన్నారు.

# రాష్ట్రానికి 'టెస్లా'ను రప్పిద్దాం

అమెరికాకు చెందిన దిగ్గజ సంస్థ, ఆటోమోటివ్, క్లీన్ ఎనర్జీ కంపెనీ టెస్లా కార్ల తయారీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఏఐ సాంకేతికతో రూపొందించిన విద్యుత్తు వాహనాలను మన దేశంలోకి ప్రవేశపెట్టేందుకు టెస్లా ఆసక్తి చూపుతుండటం తెలిసిందే. దీన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అవకాశంగా మలుచుకోవాలని ప్రయత్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం
పరిశ్రమల ప్రోత్సాహానికి ఎలాగూ రాయితీలు ఇస్తోంది. దీనికితోడు పొడవైన తీరప్రాంతం, పోర్టులు, హైవేలు అనుకూలంగా ఉండడంతో టెస్లాను తీసుకొచ్చేలా కొద్ది రోజులుగా సంప్రదింపులు చేస్తోంది. గత నెలలో మంత్రి లోకేశ్ అమెరికా పర్యటనలో భాగంగా టెక్సస్‌లోని ఆ సంస్థ ప్రతినిధులను కలిశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఈ మేరకు పరిశ్రమ ఏర్పాటుకు సదరు కంపెనీ నిర్ణయం తీసుకుంటే అప్పటికప్పుడు భూసేకరణ సాధ్యం కాదని.. ఇప్పటికే ఉన్న పారిశ్రామిక వాడల్లోని భూములను కేటాయించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఐదు రోజుల క్రితం ఏపీఐఐసీ ఛైర్మన్ ఎం.రామరాజు మేనకూరు పారిశ్రామికవాడను సందర్శించారు. టెస్లా వస్తే కేటాయించాల్సిన భూమి, అక్కడి వసతులను పరిశీలించారు. ఈ సంస్థను తీసుకెళ్లేందుకు గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు కూడా పోటీపడుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

**మూడు ప్రాంతాలూ సిద్ధం..**

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామికవాడలోని 500 ఎకరాల ఖాళీ భూమిని కేటాయించేందుకు చూస్తున్నారు.
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీతోపాటు కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానంగా అభివృద్ధి చేస్తున్న క్రిస్ సిటీలోని భూములనూ ఇందుకు పరిశీలిస్తున్నారు.
మేనకూరు, క్రిస్ సిటీ, శ్రీసిటీ ప్రాంతాలకు చెన్నైకి 120 కి.మీ. దూరంలో ఉండడం, కృష్ణపట్నం పోర్టు, తిరుపతి, చెన్నై విమానాశ్రయాలు, జాతీయ రహదారులు దగ్గరగా ఉండడంతో పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. 2016లో కియా కార్ల పరిశ్రమ కోసం పలు రాష్ట్రాలు పోటీ పడినా.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ ఏర్పాటైంది. ఇదే తరహాలో టెస్లానూ తీసుకొచ్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి కల్యాణం

- మొదటి పేజి తరువాయి

దేవదేవుడి కల్యాణం జరిగింది. వేలమంది భక్తులు వేడుకను వీక్షించి, తన్మయత్వంతో గోవిందుడిని స్మరించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తితిదే ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. అర్చకస్వాముల సభా ప్రార్థన, విష్వక్సేనారాధనతో కల్యాణవేడుక ప్రారంభమైంది. ప్రతి ఘట్టానికి తగినట్టు గాయనీ గాయకులు అన్నమయ్య కీర్తనలు గానం చేశారు. వేదోక్త మంత్రఘోషతో సద్యోఅంకురార్పణం, రక్షాబంధనం, అగ్నిప్రతిష్ఠ, కల్యాణోత్సవ సంకల్పం, మహాసంకల్పం, మాంగల్యధారణం, ప్రధాన హోమం, పూర్ణాహుతి జరిగాయి. అనంతరం పూల బంతులాట, నూతన వధూవరులు పూలదండలు మార్చుకోవడం సరస సమ్మిళితంగా సాగింది. ఏ వైపు చూసినా భక్తజన పవిత్ర మనస్సంకల్పంతో కల్యాణమూర్తుల దర్శనభాగ్యం దక్కిందన్న ఆనందానుభూతులు కనిపించాయి. ఇసుకేస్తే రాలని భక్త జనవాహినితో కల్యాణ ప్రాంగణం నిండిపోయింది.

**స్వామివారి సేవలో సీఎం దంపతులు**

వేంకటేశ్వర స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకకు హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర ప్రముఖులకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి తొలుత ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. హారతి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అక్కడ నుంచి కల్యాణ వేదిక వద్దకు వచ్చి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముహూర్తం మేరకు 6 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభమైంది. కల్యాణ వేదికను దేశవిదేశాల్లో లభ్యమయ్యే రకరకాల పత్రాలు, పూలతో అలంకరించారు. 4 టన్నుల స్థానిక పుష్పాలు, 30 వేల కట్ ఫ్లవర్స్‌ను వినియోగించారు. తితిదేకు చెందిన పెదజీయర్, చినజీయర్ స్వాములు, కమలానంద భారతి, అహోబిలస్వామి, శివస్వామి, తాళ్లపాక అన్నమయ్య వంశీయులు హాజరయ్యారు. వేడుక అనంతరం వారిని సీఎం సత్కరించారు. క్రతువుకు వ్యాఖ్యాతగా సహస్రావధాని మేడసాని మోహన్ వ్యవహరించారు. తిరుమల నుంచి తెచ్చిన 50 వేల చిన్న లడ్డూలను భక్తులకు అందించారు. తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో అమరావతి అక్షయ ఫౌండేషన్ వారు పులిహోర, పెరుగన్నం, రవ్వ కేసరి, స్వీట్ ప్యాకెట్లు 40 వేల చొప్పున పంచారు. కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రావణ్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, తితిదే బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, సుచిత్ర ఎల్ల, పనబాక లక్ష్మి, నన్నూరి నర్సిరెడ్డి, సదాశివరావు, ఎం.శాంతారాం, తమ్మిశెట్టి జానకీదేవి, ఎస్.నరేష్‌కుమార్, జి.భానుప్రకాశ్, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దయతో ప్రజలు గర్వించే రాజధానిగా అమరావతి ఆవిష్కృతం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు తాము చేస్తున్న కృషి ఫలించేలా శ్రీనివాసుడు కరుణించాలని 'ఎక్స్'లో ప్రార్థించారు. శ్రీనివాస కల్యాణోత్సవంలో పాల్గొనడం సంతోషాన్ని, సంతృప్తినిచ్చిందని, రాజధాని ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని అభివర్ణించారు.

సీఎం చంద్రబాబు సనాతన ధర్మాన్ని కాపాడగలరని ప్రముఖ భగవద్గీత గాయకుడు గంగాధరశాస్త్రి అన్నారు. కల్యాణోత్సవం చివర్లో ఆయన మాట్లాడుతూ అలిపిరి ఘటనలో ప్రాణాలతో బయట పడినందుకు కృతజ్ఞతగా సనాతన ధర్మాని పరిరక్షించాలని కోరారు. ఐదో తరగతి నుంచి భగవద్గీతను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. 'గీత నేర్చుకుందాం.. రాత మార్చుకుందామ'ని పిలుపునిచ్చారు. ఒక్క శ్లోకమైనా పూర్తి తాత్పర్యంతో పిల్లలకు నేర్పించాలని తితిదేకు విన్నవించారు.

# 150 మీటర్ల వెడల్పుతో..
# అమరావతి ఔటర్ రింగ్‌రోడ్

- మొదటి పేజి తరువాయి

150 మీటర్లు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. దీనిపై ఏం చేయాలనే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 189.4 కి.మీ. మేర ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్ ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌కు.. మోర్త్‌లోని ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ డిసెంబరు 20న ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా 70 మీటర్ల వెడల్పుతో 1,702 ఎకరాల మేర భూసేకరణకు అనుమతించింది. నిర్మాణ వ్యయం, భూసేకరణ, ఇతర అనుమతులకు అయ్యే ఖర్చులు తదితరాలన్నింటికీ కలిపి ప్రాజెక్టు వ్యయం రూ.16,310 కోట్లుగా అంచనా వేసింది.

**అంత ఉంటేనే...**

ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ప్రాథమిక ఆమోదం తెలిపే సమయంలో.. ఐదు చోట్ల స్వల్ప మార్పులు చేయాలని సూచించింది. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఐదుచోట్ల స్వల్ప మార్పులు చేసి ఆ దస్త్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమ్మతించింది. అదే సమయంలో.. ఈ ప్రాజెక్టు 150 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిందేనని, ఆ మేరకు భూసేకరణకు అనుమతించాలని స్పష్టీకరిస్తూ.. దస్త్రాన్ని గత వారం మోర్త్‌కు పంపింది.

**భవిష్యత్ అవసరాలపై దృష్టి**

తొలుత ఓఆర్ఆర్ ప్రాజెక్టు ప్రతిపాదన ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీకి వెళ్లే సమయంలోనే... 150 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించాలని ఆ మేరకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. భవిష్యత్‌లో ఆరు వరుసల ఓఆర్ఆర్‌ను.. ఎనిమిది
వరుసలుగా విస్తరించడానికి, ఓఆర్ఆర్ వెంబడి రైల్వేలైన్ వేసి, సబర్బన్ రైళ్లు నడిపేందుకు భూమి అవసరమవుతుందని ఆ ప్రతిపాదనలో పేర్కొంది. మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఇందుకు సమ్మతించలేదు. జాతీయ రహదారుల ప్రాజెక్టు కోసం సేకరించిన భూములను... దాని కోసమే వినియోగించాలని ఎన్‌హెచ్ చట్టం-1956 చెబుతోందని, రైల్వే లైన్ కోసం తాము భూమి సేకరించడం కుదరదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. ఒకవేళ ఓఆర్ఆర్ వెంబడి రైల్వే లైన్ నిర్మించాలనే ఆలోచన ఉంటే.. రైల్వేశాఖను సంప్రదించాలని సూచించింది.

## ఫార్ములా ఈ కార్ రేస్‌ను మేం తప్పుబట్టలె

ఫార్ములా ఈ కార్ రేస్ ను తాము ఎప్పుడు తప్పు పట్టలేదని మంత్రి డి.శ్రీధర్? బాబు అన్నారు. అయితే ఈ కార్ రేస్ విషయంలో చెల్లింపులు జరిగిన విధానం సరిగా లేదని అన్నట్లు స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో చిట్? చాట్? నిర్వహించారు. 'మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ వేదిక కాబోతుంది. అది అంతర్జాతీయ ప్రోగ్రాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే
జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు కంటే ఆయన హావభావాలు సరిగా లేవు. అహంకారపూరితంగా ఉన్నాయి. అందుకే మా సభ్యులు మూకుమ్మడిగా వెంటనే లేచి అబ్జెక్షన్ చెప్పారు. రికార్డులు పరిశీలించాం. ఈ సెషన్స్ చివరి నాటికి ఎథిక్స్ కమిటీ తప్పకుండా ఏర్పాటు చేస్తాం. సభ్యుడి ఎక్స్ పెల్ అనేది స్పీకర్ నిర్ణయం' అన్నారు.

## కోటరీ వదలదు.. కోట మిగలదు.. జరిగేది ఇదే

చుట్టూ కోటరీ ఉండేదని.. ప్రజలు ఎన్ని కష్టాలు పడుతున్నా, రాజ్యం ఎలా ఉన్నా ఆ కోటరీ ఏం చేసేదంటే, ఆహా రాజా! ఓహో రాజా అంటూ పొగడ్తలతో రాజు కళ్లకు గంతలు కట్టి, తమ ఆటలు సాగించుకునేదని అన్నారు విజయసాయిరెడ్డి. దీనితో రాజూ పోయేవాడు, రాజ్యం కూడా పోయేదని అన్నారు. కోటరీ కుట్రల్ని గమనించిన మహారాజు, తెలివైన వాడు అయితే మారు వేషంలో ప్రజల్లోకి వచ్చి, ఏం జరుగుతోందో తనకు తానుగా తెలుసుకునేవాడని... వారిమీద వేటు వేసి, రాజ్యాన్ని కాపాడుకునేవాడని అన్నారు. కోటలో రాజుగారు బాగుండాలంటే సామాన్య ప్రజల్లోకి రావాలని.. ప్రజల మనసెరిగి వారి ఆకాంక్షలను అర్థంచేసుకోవాలని అన్నారు. లేదంటే కోటరీ వదలదు, కోట కూడా మిగలదు! ప్రజాస్వామ్యంలో అయినా జరిగేది ఇదే అంటూ విజయసాయి చేసిన ట్వీట్ సంచలనంగా మారింది.ఇదిలా ఉండగా.. రాజకీయ సన్యాసం తీసుకుంటున్నాని.. ఇకపై వ్యవసాయం చేసుకుంటానని వైసీపీని వీడిన విజయసాయి రెడ్డి ఇటీవల కాకినాడ పోర్ట్ కేసులో సీఐడీ విచారణకు హాజరైన క్రమంలో మీడియాతో మాట్లాడుతూ జగన్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఇప్పుడు చేసిన ట్వీట్ కూడా అదే జగన్ ను టార్గెట్ చేస్తూ ఉండటం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి.

## రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీశారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుగుప్సాకరంగా మాట్లాడి తెలంగాణ పరువు తీశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ పద్నాలుగేళ్లు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, పదేళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం పరువు తీస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ మీద అక్కసుతో ఆయనకు ఛాంబర్ కూడా కేటాయించలేదని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు సూచించిన వారికి పీఏసీ ఛైర్మన్ పదవిని ఇవ్వాలని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనవాయతీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతను సంప్రదించకుండానే పీఏసీ ఛైర్మన్‌ను నియమించారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో, ప్రతిపక్ష నేతకూ అంతే ప్రాధాన్యత ఉంటుంది వ్యాఖ్యానించారు.

## కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే

తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపో యినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు. కేంద్రంపై, బీజేపీ నేతలపై విమర్శలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని చెప్పారు. రైతు సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారు.

## అగ్రరాజ్యాన్ని వణికిస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

- మొదటి పేజి తరువాయి

అధికారులు తెలిపారు. మిస్సోరీలో టోర్నడోల ప్రభావంతో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అలబామా, కెంటకీ, మిసిసిపీ, టెనసీ, ఇల్లినోయీ, ఇండియానా, టెక్సాస్, టెన్నెసీ రాష్ట్రాలకు టోర్నడోల ప్రమాదం పొంచి ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరించింది.గంటకు 130 కిలోమీటర్ల వేగంతో కెనడా సరిహద్దు నుంచి టెక్సాస్ వరకు గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సాస్, కాన్సస్‌లలో కార్చిచ్చులు వ్యాపిస్తుండటంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని కొన్ని ప్రాంతాలకు మంచు తుపాను హెచ్చరికలు జారీ చేశారు. మార్చి నెలలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు సాధారణమే అయినప్పటికీ, ఈసారి తీవ్రత ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

# రెండోసారి కూడా నేనే సీఎం అవుతా..

- మొదటి పేజి తరువాయి

వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ తనకు ముఖ్యమని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని చిట్?చాట్?లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్?ఎస్?పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.

## తెలంగాణ అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి

తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. భట్టి విక్రమార్క ఆరోపణలపై పల్లా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాం (2014-2023) లో 30 మందికి పైగా వీసీలను నియమించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించారు.
దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

## అక్బర్ పేట భూంపల్లి కేంద్రంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం



**మార్చ్ 16 (సి.కె న్యూస్) చేగుంట :**
అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు.
దళితులను గౌరవించని పార్టీ బిఆర్ఎస్.
దళిత స్పీకర్ ని అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని శాసనసభకు హాజరుకాని కేసీఆర్.
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.
జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.
సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు.
అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శాసనసభ్యుడు గుంతకల్ల జగదీశ్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మలను అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు మాట్లాడుతూ శాసనసభలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడుతూ ఆగౌరవపరిచి, శాసనసభ సంప్రదాయాలను తుంగలో తొక్కినందుకు, జగదీష్ రెడ్డికి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీ అని తెలిపారు. ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తా అని చెప్పి మోసం చేసింది కెసిఆర్ ని తెలిపారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న తాటికొండ రాజయ్య ని అకారణంగా మంత్రివర్గం నుంచి తొలగించి దళితుల మీద ఉన్న అక్కసును చూపింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.దళితుడైన శ్రీ గడ్డం ప్రసాద్ గారు శాసనసభ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ నియమిస్తే అధ్యక్షా అని సంబోధించాల్సి వస్తుందని కెసిఆర్ గారు శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదని తెలిపారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గుంతకల్ల జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుండి బహిష్కరించడమే కాకుండా అతని యొక్క సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు గుండా
శంకర్, పోతారం అనసూయ ప్రతాప్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కూడా వెల్లి డైరెక్టర్లు వేల్పుల యాదగిరి ముదిరాజ్, కడవెరుగు నాగరాజు, ఎనగంటి చంద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూతురి చందు, దేవర మైపాల్ యాదవ్, తిప్పన బోయిన స్వామి, మధుగని వెంకట్ యాదవ్, జీడిపల్లి రమేష్, పోతార ముత్యాలు, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికుని కుటుంబానికి సహాయం అందజేత, మాజీ సర్పంచులు ఫోరం అధ్యక్షుడు



**మార్చ్ 16 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రానికి చెందిన పరిస్థితి కార్మికునీ బాధిత కుటుంబానికి మంచి కట్ల శ్రీనివాస్, చేగుంటకు చెందిన సఫాయి కార్మికుడు ఎర్ర రమేష్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, సింగ్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నీరజ హాస్పిటల్ వారి ఉచిత హెల్త్ క్యాంప్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,** భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామంలో పాస్టర్ రాజేష్ చర్చ్ దగ్గర నీరజ హాస్పిటల్ భద్రాచలం వారి ద్వారా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 500 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి, ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీరజ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం ఉచితం గా ఓ. పి ద్వారా వివిధ రకాల రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి నటువంటి నీరజ హాస్పిటల్ బృందాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నీరజ రెడ్డి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్. సవిత రెడ్డి, సుధాకర్ రెడ్డి,ప్రదీప్ కుమార్ ,రాజేష్,ప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలలో బహు పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..





- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. రాబోయే కాలంలో 20 లక్షల ఇల్లు లు కట్టి తీరుతాం..
- పేదవాడికి అండగా ఉండేలా ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది..
- విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట..
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 11 వేల 600 కోట్లు మంజూరు.
- గత ప్రభుత్వం పేదవాడి కష్టాలను విస్మరించింది..
- ఇల్లందు పర్యటనలో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 16,** ఇల్లందు నియోజకవర్గంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఇల్లందు మండలం పూబెల్లి గ్రామంలో మంజూరైనటువంటి 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొదట విడతగా 58 నియోజకవర్గాలకు గాను 416500 ఇళ్లను అందించడం జరుగుతుందని, దాంట్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టుకింద అందించడం జరిగిందని ఇది చాలా శుభ పరిణామన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడిద్దని ఆయన అన్నారు. ఇల్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదవాళ్లలో బహు పేద వాళ్లందరికీ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పేదవాడికి అండగా ఉండటమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.
అనంతరం ఇల్లందు పట్టణంలో సుమారు 37 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక పరిజ్ఞానంతో, ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఇందిరమ్మ రాజ్యంలో విద్య మరియు వైద్యం కి పెద్ద పీట ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు పేదవాడి కష్టాలను విస్మరించాయని అన్నారు. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన, గిరిజన,బిసి, రైతుల అభివృద్ధి మరియు పేదవాడికి చేసే సహాయం లో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రెండు వందల కోట్ల రూపాయల తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. మొదటి విడతగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు గాను 11600 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.
అనంతరం ఇల్లందు మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయి తండా వరకు కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్ పనులకు, ఇల్లందు మండలం రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్టపల్లి వరకు 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు మరియు ఇల్లందు మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడి గుండాల వరకు 4 కోట్ల 46 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రత్యేక మరమత్తు పనులు మరియు బీటీ రోడ్ రెన్యువల్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అన్ని పనులను టెండర్ గడువు లోపు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.
ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంత అహంకారం పనికిరాదు..



జగదీష్ రెడ్డిపై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఫైర్..

**సికె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్వర్యంలో జగదీష్ రెడ్డి దిష్టి బోమ్మ దహనం చేశారు.. అనంతరం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై టిఆర్ఎస్ నేత అజీమంత్రి జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. గత 10 సంవత్సరాలు దళితులను మోసం చేసిన చరిత్ర బి.ఆర్.ఎస్ పార్టీదన్నారు.. దళితులకి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,మూడెకరాలు పొలం,ఇంటికో ఉద్యోగం, 10 లక్షల రూపాయలు ఇస్తానని మోసం చేసిన ఘనత మీకు దక్కుతుందన్నారు..మీ హయంలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోమటిగూడెనికి చెందిన దళిత మహిళా మరియమ్మ ను,ఆమె కోడుకు ఉదయ్ కుమార్ ను అరెస్టు చేసి చిత్ర హింసలు పెట్టారు.. రైతులకు బేడీలు ఘనత మీకు దక్కుతుందన్నారు..మాజీ లోక్ సభ స్పీకర్ మీరాకుమార్ గారు 2017 రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడి రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే దళిత మహిళా అని కేసీఆర్ అపాయింట్మెంట్ ఇవ్వలేదు...స్పీకర్ పై ఇంత అహంకారం మాట్లాడటం సరికాదని మండిపడ్డారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,%=ూా% మెంబర్ గజ్జెల వెంకన్న,బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ )మార్చ్ 16,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం రాత్రి భద్రాచలంలోని పొదెం కార్యాలయం లో కలిసిన కొత్వాల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డి సీ సి అధ్యక్షులను కొత్వాల శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బాదార్ల జోషి, బాలినేని నాగేశ్వరరావు, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, బానోత్ బాలాజీ, ఎలికా వెంకట్రావు, భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ కి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలి.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ),మార్చ్ 16,** తేదీ 17 మార్చి 25 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యల కు సంబంధించిన అంశాల పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, జగదీశ్ రెడ్డి, దిష్టిబొమ్మలను దహనం

- అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు.
- మండల అధ్యక్షుడు





**మార్చ్ 16 ( సి కె న్యూస్) చేగుంట :**
దళితులను గౌరవించని పార్టీ బిఆర్ఎస్.
దళిత స్పీకర్ ని అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని శాసనసభకు హాజరుకాని కేసీఆర్.
అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శాసనసభ్యుడు గుంతకల్ల జగదీశ్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మలను చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ శాసనసభలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడుతూ ఆగౌరవపరిచి, శాసనసభ సంప్రదాయాలను తుంగలో తొక్కినందుకు, జగదీష్ రెడ్డికి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీ అని తెలిపారు. ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తా అని చెప్పి మోసం చేసింది కెసిఆర్ ని తెలిపారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న తాటికొండ రాజయ్య ని అకారణంగా మంత్రివర్గం నుంచి తొలగించి దళితుల మీద ఉన్న అక్కసును చూపింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.దళితుడైన శ్రీ గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ నియమిస్తే అధ్యక్షా అని సంబోధించాల్సి వస్తుందని కెసిఆర్ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదని తెలిపారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గుంతకల్ల జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుండి బహిష్కరించడమే కాకుండా అతని యొక్క సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఎస్టీసెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ జిల్లా మహిళా నాయకురాలు కురుమ లక్ష్మి సొమ్ల తండ భధ్య నాయక్ రాకేష్ రవీందర్ నాయక్ గణ్య నాయక్ భాషా రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,**
శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అదే విధంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్న ప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మ వారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించినారు.

## పాల్వంచలో మార్వెల్ హోమ్స్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణలో పాల్గొన్న కొత్వాల.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,**
పాల్వంచ పట్టణ పరిధిలోని కొమ్ముగూడెం లో నూతనంగా ఏర్పాటు చేసిన మార్వెల్ హోమ్స్ వెంచర్‌లి కు చెందిన బ్రోచర్ ఆవిష్కరణలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ కే సుజాత తో కలిసి ప్రారంభించారు.
పాల్వంచ పట్టణానికి చెందిన చావా రమణ, ఎర్రగుంట సాంబశివరావు, శివ బాలరెడ్డి, కొత్తగూడెంకి చెందిన బోగా సంపత్, బోగా శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్ బ్రోచర్ ఆవిష్కారణ చేశారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వెంచర్ భాగస్వాములు గృహ యజమానులకు నాణ్యమైన విల్లాలను అందించాలన్నారు.
ఈ కార్యక్రమంలో సుగుణ గార్డెన్స్ అధినేత కొత్తా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోండం వెంకన్న, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, షేక్ షఫి, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రైతులు రాస్తారోకో



**మార్చ్ 16 ( సీ కే న్యూస్) చేగుంట:**సాగునీటి కాలువకోసం గజ్వేల్ నుండి చేగుంట కి వచ్చే దారిని కసాన్ పల్లి, చందయి పెట్, మాచిన్ పల్లి, పోతన్ పల్లి గ్రామ రైతులు రాస్తారో చేయడం జరిగింది, సంఘటన స్థలానికి చేరుకున్న దౌల్తాబాద్ పోలీసులు , ఎస్ ఐ ఇరిగేషన్ డి ఈ,తోగుట సర్కిల్ ఇన్స్పెక్టర్ తో రేపు మాట్లాడి న్యాయం చేస్తా అని చెప్పడంతో రైతులు ధర్నాను విరమింప చేశారు , అనంతరం రైతులు మాట్లాడుతూ రామాయంపేట వెల్ కెనాల్ నుండి మా గ్రామాలకు నీళ్ల ఇవ్వండి, మా ఎనిమిది గ్రామాల ప్రజలు బతుకుతారు, అలాగే రామాయంపేట వెల్లే కెనాల్ నుండి కేవలం 100 మీటర్ వరకు చిన్న కాలువ తీస్తే మాకు నీళ్ల వస్తాహి,మేము ఎన్ని సార్లు ఎంపీ, లకు, ఎమ్మెల్యేలకు, అలాగే అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు, ఇప్పటికైనా జిల్లా మంత్రివర్యులు కొండ సురేఖ, అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దీని పైన వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఈఓ వల్లనే అంకురార్పణ ఆలస్యం అయింది..

**మరో వీడియో విడుదల చేసిన రామాలయం అర్చకులు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,**భద్రాద్రిలో జరిగే అతి ముఖ్యమైన ఉత్సవం శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు ముందు పాల్గుణ పౌర్ణమి నాడు నిర్వహించే వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలకు అంకురార్పణ ఆలస్యం కావడానికి రామాలయం అర్చకులు కాదని, ఈ ఓ నిర్ణయమే కారణం అని ఆలయ స్థానాచార్యులు స్థల సాయి, ప్రధాన అర్చకులు విజయ రాఘవన్, రామ స్వరూప్, మురళీ లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక వీడియో విడుదల చేశారు. ఆలయంలో జరిగే ఉత్సవాలు నిర్వహించడానికి ముందుగానే ఆచార్య, బ్రహ్మ, ఋత్విక్ లను నిర్ణయిస్తామని, వీరు లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నుండి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల వరకూ వారే ముందుండి ప్రతి ఉత్సవం జరిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆచార్యగా ప్రధాన అర్చకులు విజయ రాఘవన్, బ్రహ్మ గా ఉప ప్రధాన అర్చకులు అమరవాది వెంకట శ్రీనివాస రామానుజం వ్యవహరిస్తున్నారని తెలిపారు. కాగా కొన్ని పరిపాలన పరమైన కారణాలతో బ్రహ్మగా ఉన్న శ్రీనివాస రామానుజం ను ఈ ఓ పర్ణశాల ఆలయాని కి మార్చి 9 న బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, దానికి శ్రీనివాస రామానుజం 10 వ తేదీన జాయినింగ్ లేఖతో పాటు తాను భద్రాద్రి రామాలయం లో జరిగే ఉత్సవాలకు బ్రహ్మ గా ఉన్నందున తనకు వసంతోత్సవం, డోలోత్సవం, శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో పాల్గొనే అనుమతి ఇవ్వాలని కోరారని, ఆ వినతిపత్రం పై ఇద్దరు ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు తమ అభిప్రాయం కూడా తెలుపుతూ సంతకం చేసారని, అయినా ఈ ఓ నుంచి ఎటువంటి అనుమతులు రాకపోవడంతో ఇద్దరు ప్రధాన అర్చకులు ఈ ఓ ని పలుసార్లు స్వయంగా కలిసి ఆలయంలో మతపరమైన సంప్రదాయాలు గురించి వివరిస్తూ... బ్రహ్మ లేకుండా ఉత్సవాలు నిర్వహించడం వీలుకాదని తెలిపినా ఈ ఓ స్పదించలేదని ఆరోపించారు.
చివరకు 13 వ తేదీ వసంతోత్సవానికి అంకురార్పణ రోజు సాయంత్రం అర్చకులు అందరు ఒక లేఖను ఈ ఓ కి అందజేసినా బ్రహ్మ పాల్గొనడానికి అనుమతి ఇవ్వలేదని, బ్రహ్మ లేనిదే ఉత్సవం నిర్వహించ లేమని, అది మతపరమైన సంప్రదాయానికి విరుద్ధం అని తెలపడంతో, చివరకు ఈ ఓ స్పందించి అనుమతి ఇచ్చారు. ఈ ఓ సరైన సమయంలో నిర్ణయం తీసుకోక పోవడం కారణంగా సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన అంకురార్పణ రాత్రి 9 గంటలకు ప్రారంభం అయిందని పేర్కొన్నారు. దీంట్లో అర్చకులు తప్పిదం లేదని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 5వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,**భద్రాచలం మండలంలో గత ఐదు రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతున్న క్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఈశ్వరయ్య మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి, వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేయాలని, లేనియెడల మాదిగ మరియు ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పీ జిల్లా అధికారా ప్రతినిధి తెల్లం సమ్మక్క ఎం ఆర్ పి ఎస్ మండలా ఉపాధ్యక్షులు కారుమంచి సతీష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మహిళా కార్యకర్త బొక్కా దుర్గ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండలా కార్యదర్శి కోమ్మంపాటి రామకృష్ణ మాదిగ సీనియర్ నాయకులు బొక్కా రాంబబు మాదిగ కనుకు శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు...

## కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 5 డయాలసిస్ యూనిట్లు.

**ప్రారంభించిన శాసనసభ్యులు కూనంనేని.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 16,**కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈ మధ్యకాలంలోనే మొత్తం పది డయాలసిస్ యూనిట్లను మంజూరు చేయించి ప్రారంభించిన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో సుమారు 200 మంది డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ కోసం సదురా ప్రాంతాలకు వెళుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వేలు ఖర్చు చేయవలసి వస్తుందని ఈ ప్రాంత ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఉండాలని ఆలోచన చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం పాల్వంచకు 10 కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి 10 డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయించడం జరిగిందని వాటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, అదనంగా మరో 5 డయాలసిస్ యూనిట్ల కోసం ప్రయత్నం చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాల కోసం నా వంతు కృషి నేను చేస్తున్నానని ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్లు సిస్టర్స్ పారామెడికల్ సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డి సి హెచ్ ఎస్ రవిబాబు, సూపర్డెంట్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులంటే మీకు అంత చిన్న చూపా?

**కేటీఆర్ జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు**



**తల్లాడ మార్చి16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం మరియు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆదేశాల మేరకు ఆదివారం తల్లాడ పట్టణం నందు తల్లాడ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దళిత అసెంబ్లీ స్పీకర్ ను అవమానించిన %దీ=వా% ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ దిష్టిబొమ్మలను తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. ఇటీవల కాలంలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించి చేసిన వ్యాఖ్యలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించి వారిద్దరిని వెంటనే అరెస్టు చేయాలని వారు తీవ్రంగా డిమాండ్ చేశారు. ఈసారి దళితుల మీద దళిత నాయకుల మీద అవాకులు,చవాకులు పేలితే ఊరుకునేదే లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే...

**ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు**





**పెబ్బేరు మార్చి16 (సి కే న్యూస్)**
వనపర్తి నియోజకవర్గం పరిధిలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ప్రెస్ క్లబ్ కు నిధులు మంజూరు చేసినందుకు పెబ్బేర్ ప్రెస్ క్లబ్ తరపున స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డికి ఆదివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్ మరియు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడుతూ బాధిత ప్రజలకు అండగా నిలవాలని,జర్నలిస్టులు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలన్నారు.మీడియా మిత్రులందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పెబ్బేరు ప్రెస్ క్లబ్ ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి ప్రెస్ క్లబ్ గా 30 సంవత్సరాలుగా నడుస్తూ ఉందని నేటికీ ఇది శిథిలావస్థలో ఉన్నందుకు నూతన ప్రెస్ క్లబ్ పూర్తి అయ్యేవరకు ఇప్పుడు ఇచ్చిన ఐదు లక్షలతో పాటు అదనంగా ఏడు లక్షలు ఇచ్చి పూర్తి అయ్యాక ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం కూడా చేస్తానని, ప్రెస్ క్లబ్ కు కావలసిన ఫర్నిచర్ కూడా ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.అలాగే పత్రికా మిత్రులు నిజమైన వార్తలు రాసి ప్రభుత్వానికి వారధిగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రదాన కార్యదర్శి పరుశ రాముడు, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సీనియర్ విలేకరులు గోరేటి రమేష్,బాలరాజు,విజయ్,మధుగౌడ్,రాజేందర్ శెట్టి,కిరణ్ కుమార్ గౌడ్, శ్రీకాంత్,శివరాజు,అశోక్,నాగ రాములు,రాజేష్,తరుణ్,శివన్న,మన్యం,భాస్కర్,సోప్పరి ప్రకాష్,రామకృష్ణ,కుమార్ తదితరులు పాల్గొన్నారు

# యువత " రాజీవ్ యువ వికాసం" పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తల్లాడ మండలయూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్**



**తల్లాడ మార్చి 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుద్యోగ యువత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "రాజీవ్ యువ వికాసం " పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....నిరుద్యోగ యువత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పాలిట " పెద్దన్న" పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు ఓబిబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టర్లో రేపటినుండి ఏప్రిల్ 5 వరకు అప్లై చేసుకోవచ్చున్నారు ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ బీసీ తో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం3 లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయనుందన్నారు స్వయం ఉపాధి రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం 60%నుండి 80%శాతం వరకు రాయితీ కల్పిస్తుందని తెలిపారు దాదాపు 5 లక్షల మందికి 6000 కోట్ల ఖర్చుతో ఈ రుణాలను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కి నిరుద్యోగ యువత అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు....

# క్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి

- బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్
- వెంకిర్యాల గ్రామంలో బహుమతులను ప్రధానం చేసిన మురళీకృష్ణ యాదవ్
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆర్థిక సహకారంతో బహుమతులు ప్రధానం






సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 16: క్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాస%శీ% పెంపొందుతాయని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడల పోటీలలో విజయాలు, పరిచయాలు సహజమని, ఓటమిని అంగీకరించడం, విజయంతో క్రమశిక్షణను నేర్చుకోవడం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడతో క్రమశిక్షణ, ఓర్పు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఈ క్రీడను ఆడిన,తిలకించిన మానసిక ప్రశాంతత కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సైతం అన్ని క్రీడా అంశాలలో రాణించడం సంతోషకరమని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని కోరారు. గ్రామంలో నిర్వహించిన క్రీడల పోటీలకు నిర్వహణ, బహుమతుల ప్రధానానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ రూ. 25 వేల నగదును ప్రత్యక్షంగా అందజేయడం పట్ల గ్రామ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు గోవిందు, భీమయ్య, నాయకులు లింగం గౌడ్, అబ్దుల్ కలాం, రవి గౌడ్, ధీమ గణేష్, శేఖర్ గౌడ్, చెన్నయ్య, వెంకటేష్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఆపిల్ ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి !

సికె న్యూస్ ప్రతినిధి:ఐఫోన్ల తయారీ కంపెనీ ఆపిల్ హైదరాబాద్‌లోఉన్న ఫాక్స్‌కాన్ ప్లాంట నుంచి ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ ఏప్రిల్‌లో వీటి ఉత్పత్తి ప్రారంభించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయనుంది. భారత్ నుంచి ఐఫోన్ల తరువాత యాపిల్ చేస్తున్న రెండో ఉత్పత్తి ఎయిర్‌పాడ్స్. ప్రస్తుతం ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి కేవలం ఎగుమతుల కోసమే చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

2023 ఆగస్టులో ఫాక్స్‌కాన్ 3,500 కోట్లతో హైదరాబాద్‌లో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు పొందింది. ట్రూ వైర్‌లెస్ డివైజ్‌ల ఉత్పత్తిలో ఆపిల్ ప్రపంచ మార్కెట్ లీడర్‌గా ఉంది. 2024లో ఆపిల్‌కు ఈ విభాగంలో 23.1 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది. రెండో స్థానంలో ఉన్న శాంసంగ్‌కు 8.5 శాతం మార్కెట్ వాటా ఉంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలోకి వచ్చే దిగుమతులపై ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించడంతో ఇండియాలో కూడా ఆపిల్ తన ఉత్పత్తిని తగ్గించుకోవచ్చని వార్తలు వచ్చాయి. వచ్చే నాలుగు సంవత్సరాల్లో అమెరికాలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు యాపిల్ ప్రకటించింది.

ఈ కారణంతో కూడా బయటి దేశాల్లో ఉత్పత్తిని తగ్గించవచ్చని భావించారు. అయితే ముందు అనుకున్న విధంగానే ఇండియా ప్లాంట్ నుంచి ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి, ఎగుమతులను కంపెనీ ప్రారంభించనుంది. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) తెలిపిన వివరాల ప్రకారం హియర్‌బుల్స్, వేరబుల్స్‌పై భారత్ 20 శాతం దిగుమతి సుంకాలు విధిస్తోంది.

వీటిపై అమెరికా ఎలాంటి సుంకాలు విధించడంలేదు. అమెరికా నుంచి వచ్చే స్మార్ట్ ఫోన్లు, హియరబుల్స్, వేరబుల్స్‌పై దిగుమతి సుంకాన్ని రద్దు చేస్తే, భారత్ లాభపడుతుందని ఐసీఈఏ ప్రతిపాదించింది. భారత్‌పై ప్రతీకార సుంకాలను ఏప్రిల్ 2 నుంచి అమలు చేయనున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఐసీఈఏ ఈ ప్రతిపాదన చేసింది.

## మాకు న్యాయం చేయండి..



పెబ్బేరు మార్చ్ 16/(సి కే న్యూస్)పెబ్బేరు కు చెందిన నర్సింహారెడ్డి తండ్రి రాంరెడ్డి, తన పెబ్బేర్ పరిధిలోని సర్వే నెంబర్ 455 లో 2.09 ఎకరాలు భూమిని మా తండ్రి అయిన రాంరెడ్డి 45 సంవత్సరాల క్రితం కొనుగోలు చేయడం జరిగింది. అందులో 32. గుంటలు రోడ్డు విస్తీర్ణ కొరకు ఎన్ హెచ్ హైవే వారు సేకరించడం జరిగింది. అందుకు గాను నష్టపరిహారం కూడా మాకు చెల్లించడం జరిగిందని. ఇట్టి భూమిని జి ఎల్లయ్య అతని కుమారుడు జి నరేష్ కలిసి డూప్లికేట్ డాక్యుమెంట్స్ సృష్టించి కొంతమంది అమాయకులకు అమ్మడం జరిగింది. జి ఎల్లయ్య కోర్టును ఆశ్రయించగా వారికి ఎలాంటి ఉపశమనం లభించలేదని, మా భూమి మీదకు ఇటీవల రాచాల యుగేందర్ గౌడ్ వడ్డేవాట వ్యక్తి,అతని అనుచరులు మా భూమి పైకి అక్రమంగా వెళ్ళడం జరిగిందని. వెళ్ళిన తరువాత రాచాల యుగేందర్ గౌడ్ అను వ్యక్తి మా కుటుంబంలో వ్యక్తి పేర్లను ప్రస్తావిస్తూ మమ్మల్నీ భయభంతూలకు గురిచేశారని, విరిపై పెబ్బేరు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశామని , మాకు న్యాయం చేయగారు అని పేర్కొనడం జరిగినది.

# తొలి తరం కమ్యూనిస్టు యోధుడు, ఆదర్శజీవి కె.యల్.

**కె.ఎల్. 14వ వర్ధంతి సభలో నున్నా నాగేశ్వరరావు**



సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, మార్చి 16 (ఆదివారం):- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధులు, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎం.ఎల్.ఎ. కొండపల్లి లక్ష్మినర్సింహారావు (కె.ఎల్.) ఎన్నటికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనలో నడవడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కొనియాడారు.

స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా ఆఫీసు కార్యదర్శి ఆర్. ప్రకాష్ అధ్యక్షతన కె.ఎల్. 14వ వర్ధంతి సభ కార్యక్రమం జరిగింది. ముందుగా కె.ఎల్. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ, జాతీయోద్యమ స్ఫూర్తితో స్కూల్‌లో చదువుకొనే రోజుల్లోనే ఖమ్మం పట్టణంలో రైతు బండి పట్టాల ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ చేసి 13 మాసాలు జైలు జీవితం గడిపారని తెలిపారు. జాతీయోద్యమ పోరాటంలో వరంగల్ మట్టెవాడ స్కూల్‌పై జాతీయ జెండా ఆవిష్కరించినందుకు 3 సం.లు జైళ్ళో పెట్టారని, దాని వలన ఆయన చదువు కూడా ఆగిపోయిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్నందున 1952లో పి.డి.ఎఫ్. అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గం నుండి 3 సార్లు గెలిచారని తెలిపారు. 26 సం.ల చిన్న వయసులోనే అసెంబ్లీలో ప్రవేశం చేశాడని, 1957లో కమ్యూనిస్టు చీఫ్ విప్‌గా అసెంబ్లీలో పనిచేశారని, అసెంబ్లీలో భూ సంస్కరణల చర్చలోనూ, కౌలుదారీ బిల్లుపైన కె.ఎల్. చొరవ గణనీయమైనదని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడినపుడు ఏ పేరు పెట్టాలని అసెంబ్లీలో చర్చ జరిగినపుడు కె.ఎల్. సూచన మేరకు ఆంధ్రప్రదేశ్‌గా నామకరణం చేశారన్నారు. 1964 కమ్యూనిస్టు పార్టీ చీలిన సందర్భంలో సిపిఎం వైపు వున్నారని, నాటి నుండి సిపిఎం నిర్మాణంలోనూ, అభివృద్ధిలోనూ, ఖమ్మం జిల్లా రైతాంగ పోరాటంలోనూ కె.ఎల్. ప్రధాన భూమిక పోషించారన్నారు. జిల్లా రైతాంగ ఉద్యమ నిర్మాణంలోనూ అనేక రైతు పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులను పార్టీతో కొనసాగించడంలోనూ, అవకాశం వున్న సుఖ సౌఖ్యాలను అనుభవించకుండా కష్టాలను ఎదుర్కొని సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన వ్యక్తి కె.ఎల్. అని పేర్కొన్నారు. ఆయన బాటలో నడవడమే ఆయనకిచ్చే నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు వై.శ్రీనివాసరావు, నర్రా రమేష్, వాసిరెడ్డి వీరభద్రం, పగడాల నాగేశ్వరరావు, నెల్లూరి వీరబాబు, జె.వెంకన్నబాబు, తుడుం ప్రవీణ్, వినోద్, గుమ్మడి బిక్షం, పాపిట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి




**-వ్యవసాయ కూలీలకు పింఛన్ మంజూరు చేయాలి**
**-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకండ కాంతయ్య డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ -పథకంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముడిపెట్టడం సరికాదని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా విస్తృత -స్థాయి సమావేశం ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంతయ్య మాట్లాడుతూ 20 రోజుల పని ప్రాతిపదికన ఇందిరమ్మ భరోసాకు లబ్దిదారులను ఎంపిక చేయడంపై పునరాలోచన చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పూరిత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్లో కేటాయింపులను తగ్గించడంతో పాటు జరిపిన కేటాయింపులను కూడా ఖర్చు చేయడం లేదన్నారు. కోట్ల రూపాయలు గ్రామీణ కూలీలకు కేంద్ర ప్రభుత్వం బకాయి పడిందని ఆయన తెలిపారు. రైతు భరోసా మాదిరి కూలీ భరోసా పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ప్రతి కూలీ కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. ఉపాధి హామీ పథకం పని కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు ఖాతాల్లో జమ చేయాలని కాంతయ్య డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.700 కూలీ గిట్టేలా పథక నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం పెరిగిన జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల పెరుగుదలను ప్రాతిపదిక కూలీ నిర్ణయించాలని కాంతయ్య కోరారు. రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ఇందుకు త్వరలోనే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కాంతయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, సంఘం నాయకులు దండు ఆదినారాయణ, అయోధ్య, రామలక్ష్మి, కంపసాటి వెంకన్న, బానోత్ రామ్మూర్తి, బత్తిన సీతారాములు, మేళ్లచెరువు వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణానికి సాంస్కృతిక రంగం యొక్క పాత్ర విశేషమైనది.



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: నెల నెలా... వెన్నెల 92 వ నెల కార్యక్రమం భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు జరిగింది ఈ కార్యక్రమంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర నేత నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి సమాజం ముందడుగు వేయడానికి సాంస్కృతిక రంగం యొక్క పాత్ర గొప్పదని స్వాతంత్రోద్యమం కానీ ఆ తర్వాత క్రమంలో జరిగిన అనేక ఉద్యమాలకు సాంస్కృతిక రంగం యొక్క కృషి అద్భుతమని అన్నారు. వాటి పునాదులే నేటి అభ్యుదయ ప్రజాస్వామిక నేపథ్యానికి ఖమ్మం జిల్లా ప్రత్యేకతను ఇనుమడింప చేయడానికి పునాదిగా ఉన్నాయని అన్నారు ఆ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇటువంటి అభ్యుదయకర కార్యక్రమాలు నిర్వహిస్తున్న నెలనెలా వెన్నెల లాంటి కార్యక్రమాలు గొప్పవని అన్నారు వెన్నెల కురిస్తే వెలుగు వచ్చినట్లు మన మెదడులలో అభ్యుదయ భావజాలాన్ని చైతన్యవంతమైన నాటక రంగాన్ని మనందరికీ అందిస్తున్న ఈ నెల నెలా.. . వెన్నెల పండు వెన్నెలలాగా కురియాలని అభిలాషించారు. ప్రస్తుతం సాంస్కృతిక రంగంలో కూడా కలుషిత సాంస్కృతిక విచ్ఛిన్నకర శక్తులు వచ్చి ప్రజాస్వామ్య అభ్యుదయ విలువలకు నష్టం చే చేయచూస్తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెల లాంటి అభ్యుదయకర సాంస్కృతిక వైభవం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులు కురివెళ్ల ప్రవీణ్ మిత్ర గ్రూప్ చైర్మన్. ఎం ఏ జబ్బార్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు. పాల్గొని ప్రసంగించారు సభకు ముందు నెల నెలా... వెన్నెల ప్రధాన బాధ్యులు మోటమర్రి జగన్మోహన్ రావు సహధర్మచారిని మోటమర్రి ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుకార్యక్రమానికి ముందు నటరాజ నాట్య నికేతన్ గురువు మాధవరావు శిష్యులు నామ ప్రణవిక మరియు యుక్తిక అభినయ రుద్ర నాట్యాలయం గురువు ఫణి ల్ కణతాల శిష్య బృందం హృతిక ఇషిక తదితరుల శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశాయి

# కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ నిందారోపణలు.



**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేస్ బుచ్చిరెడ్డి కాంచనపల్లి గ్రామం.**

సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 16. మీడియాతో మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రుణమాఫీ చేస్తానని వాగ్దానాలు చేసి, కనీసం వడ్డీలు కూడా మాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దఫా 2 లక్షల రుణ మాఫీ చొప్పున 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీలి చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు భీమా, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, గురుకులాల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వంటి పథకాలు చేపట్టారన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

అక్రమంగా దేశంలోకి చొరబడడం.. వారి ప్రాబల్యం పెరిగిన వెంటనే స్థానికులపై దాడులకు తెగబడడం అక్రమ వలసదారులకు సర్వసాధారణం అయిపోయింది. ముఖ్యంగా.. మయన్మార్, బంగ్లా దేశ్ నుంచి దేశంలోని అక్రమంగా చొచ్చుకు వస్తున్న అక్రమ వలసలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానికంగా రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తున్న ఆయా వర్గాలు.. అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయి. కొన్ని సరిహద్దు రాష్ట్రంలోని పాలకులు వారి ప్రవేశాల్ని అనుమతిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా? ఇప్పటి వరకు సమర్థనీయమైన చర్యలు మాత్రం చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలోనే.. కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. వారిని తిరిగి ఆయా దేశాలకు తరలించేందుకు కసరత్తులు చేస్తోంది.దేశంలో అక్రమ వలసలపై చర్యలను ముమ్మరం చేస్తూ కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యల్ని వేగవంతం చేశాయి. వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు సహా ఇతర చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే అంశంపై గత నెలలో స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నకిలీ పత్రాల ద్వారా బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారులకు సాయపడుతున్న నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి ప్రవేశాన్ని కష్టతరం చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించారు. వారిని అరెస్టులు చేస్తూ.. నిర్బంధంలోకి తీసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో దిల్లీ పోలీసులు నిర్వహించిన సోదాల్లో.. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఎనిమిది మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు? వీరంతా 2012 నుంచి దేశంలో దర్జాగా నివసిస్తున్నట్లు గుర్తించారు. దిల్లీ పోలీసులు సౌత్ వెస్ట్ డిస్ట్రిక్ట్ లో వెరిఫికేషన్ డ్రైవ్ నిర్వహించగా.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్న మరో ఐదుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 11న చొరబాటుదారుల కోసం మరోమారు సోదాలు నిర్వహించగా.. మరికొంత మంది బంగ్లాదేశ్ ముస్లీంలు బయటపడ్డారు. వీరంతా.. నకిలీ పత్రాలను సృష్టించి దేశంలో అక్రమంగా ప్రవేశించినట్లుగా గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా దిల్లీలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించాలని పోలీసులను ఆదేశించిన తర్వాత పోలీసులు దేశ రాజధాని అంతటా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధానిలో నివసిస్తున్న అనేక మంది అక్రమ వలసదారులు ఈ ప్రాంతంలో తీవ్రమైన నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నట్లు ఈ సోదాల్లో వెల్లడైంది.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.ఇలా.. ఒకటి రెండు చోట్ల కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలు భారీ ఎత్తున నివసిస్తున్నట్లు నిఘా వర్గాలు, భద్రతా దళాలు అంచనాకు వచ్చాయి. వీరంతా.. వివిధ నేరాల్లో పాల్గొంటూ.. దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కేంద్రం అనుమానిస్తోంది. ఈ కారణంగా.. అమెరికా ప్రభుత్వం నిర్వహించినట్లుగా దేశ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు నిర్వహించి, అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తరిమేయాలని చూస్తున్నారు. ఇందుకోసం.. అక్రమ వలసదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం, వారిని ప్రత్యేక నిర్బంధ కేంద్రాలకు తరలించాలని చూస్తోంది. మరోవైపు.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం ద్వారా, అక్రమ ప్రవేశాలను నిరోధించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం.. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మించడం, వలసదారులు బోర్డర్ దాటకుండా నిరోధించేందుకు చర్యలు చేపడుతోంది.దేశంలోని అక్రమ వలసలను నియంత్రించేందుకు, విదేశీయుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టంతో ముందుకు వచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లులో అక్రమ వలసల్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. ఈ బిల్లును మార్చి 11, 2025న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో.. అక్రమ వలసల నిరోధానికి.. కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా.. పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించే విదేశీయులకు రూ.5 లక్షల వరకు జరిమానా, ఐదేళ్ల జైలుశిక్ష విధించేందుకు న్యాయస్థానాలకు అవకాశం కల్పించారు. అలాగే.. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి ప్రవేశించే వారికి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించేలా.. చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దాంతో పాటే.. విదేశీయుల రాకపోకలు, నివాసం, పర్యటనలను పర్యవేక్షించేందుకు కేంద్రానికి పూర్తి అధికారం ఉంటుందని ఈ బిల్లు ద్వారా కేంద్రం స్పష్టం చేసింది.

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

**జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం**

**రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం**

**ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి**



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.


**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

**ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు**

**తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి**

**హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి**



ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.




## దిశా పటానీ యొక్క ఇన్‌స్టాగ్రామ్ ఫ్యాషన్ గేమ్ పాయింట్‌లో ఉంది

# పవన్ కళ్యాణ్ హీరోయిన్ స్టైలిష్ అవతార్



కన్నడ మూవీ 'పోర్కి' తో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రణిత సుభాష్. రెండో సినిమానే తెలుగులో చేసింది. 'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన అందంతో ఆకట్టుకుని గుర్తింపు సొంతం చేసుకుంది. ఆ వెంటనే సిద్దార్థ్ హీరోగా నటించిన 'బావ' సినిమాలోనూ పల్లెటూరు అమ్మాయిగా నటించి పక్కింటి అమ్మాయి ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనతో అలరించడం వల్ల హీరోయిన్‌గా మంచి పేరు సొంతం చేసుకుంది. అయితే లక్ కలిసి రాక పోవడంతో స్టార్ హీరోయిన్‌గా ఇమేజ్‌ను దక్కించుకోవడంలో విఫలం అయింది. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించడం ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ప్రణిత ఆ వెంటనే ఎన్టీఆర్‌తో కలిసి ఒక సినిమాలో నటించింది. స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించిన ప్రణితకి సరైన బ్రేక్ దక్కలేదు. దాదాపు పదేళ్ల పాటు ఇండస్ట్రీలో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చిన ప్రణిత ఈమధ్య కాలంలో కాస్త స్లో అయింది. పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా సినిమాల్లో నటించేందుకు ఈమె రెడీగా ఉంది. గత సంవత్సరం ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకలు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం కూడా ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు దాటినప్పటికీ అందం విషయంలో ఇంకా కొత్త హీరోయిన్స్‌కి పోటీ అన్నట్లుగా ఉంటుంది. మూడు పదుల వయసులో పడ్డా కూడా ప్రణిత ఆకట్టుకుంటుంది. 20 ఏళ్ల పడుచు అమ్మాయి మాదిరిగానే ఇప్పటికీ అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా ఈమె స్టైలిష్ డ్రెస్‌లో ట్రెండీ డ్రెస్‌ల్లో ఎక్కువగా అలరిస్తూ ఉంటుంది. ప్రతి సందర్భంలోనూ ప్రణీత సుభాష్ షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఈమె మరోసారి స్టైలిష్ అవతార్‌లో కనిపించింది. విభిన్నమైన ఔట్ ఫిట్‌లో డిఫరెంట్ లుక్, స్టైల్‌తో అలరించిన ఈ అమ్మడు మరోసారి అలరించింది. క్యూట్ లుక్‌తో స్కిన్ షో చేయకుండానే ప్రణిత చూపు తిప్పనివ్వడం లేదంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రణిత అందంకు స్టార్ హీరోలకు జోడీగా ఇప్పటికి వరుసగా సినిమాలు చేయాల్సి ఉంది. సమంత స్థాయిలో స్టార్‌డంను సొంతం చేసుకోవాలి. కానీ ఆ స్థాయిలో ప్రణితకు ఆఫర్లు రాలేదు. లక్ కలిసి రాకపోవడంతో ఈమెకు దక్కాల్సిన గౌరవం, గుర్తింపు దక్కలేదు అనేది కొందరి అభిప్రాయం. ముందు ముందు అయినా ప్రణిత తన అందంతో అలరించి సీనియర్ స్టార్ హీరోలకు జోడీగా అయినా నటించే అవకాశాలు దక్కించుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## శ్రీలీల మళ్లీ పుంజు కుంటుందిగా..!



పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది.

ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది.వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది. ఐతే శ్రీలీలతో కలిసి డ్యాన్స్ చేయాలంటే హీరోలు కాస్త కష్టపడాల్సి వస్తున్నా కూడా అమ్మడు మాత్రం తన ఫ్యాన్స్ ని అలరించేందుకు అదరగొట్టేస్తుంది.రాబిన్ హుడ్ వైబ్ చూస్తుంటే శ్రీలీల ఖాతాలో ఒక హిట్ పడేలా ఉంది. ఇక వీటితో పాటుగా పవర్ స్టార్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఉండనే ఉంది. సో అమ్మడు మళ్లీ తన స్టార్ మేనియా కొనసాగించాలని చూస్తుంది. శ్రీలీల తప్పకుండా మళ్లీ తిరిగి ఫాం లోకి వచ్చేలా ఉంది. స్టార్ సినిమాలే కాదు యువ హీరోల సినిమాలతో కూడా శ్రీలీల ఆకట్టుకుంటుంది. రాబిన్ హుడ్, మాస్ జాతర ఇలా టాలీవుడ్ లో మళ్లీ తన పంథా కొనసాగించాలని చూస్తుంది.

బాలీవుడ్ లో శ్రీలీల చేస్తున్న సినిమా ఆషికి 2 సీక్వెల్ అనే టాక్ ఉంది. కార్తీక్ ఆర్యన్ తో అమ్మడు లిప్ లాక్స్ గట్రా కానిచ్చినట్టు చెప్పుకుంటున్నారు. మరి శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఆమెకు ఎలాంటి ఫలితాన్ని అందిస్తుంది అన్నది చూడాలి. ఐతే సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా అమ్మడు అదరగొట్టాలని చూస్తుంది.



## కృతి సనన్ అద్భుతమైన బ్లాక్ డియోర్ లుక్